## సబ్బుల ధరలు

### లక్సు, విమ్, ధరలు తగ్గించబడినవి

మాయొక్క ప్రఖ్యాతిచెందిన లక్సు, విమ్‌లకు, ధరలు తగ్గించ గలిగితి మని ప్రకటించుటకు మిక్కిలి సంతృప్తి నొందుచున్నాము. మరియు మాయొక్క ప్రఖ్యాతిగాంచిన వస్తువులకు ప్రస్తుతపు సరియైన ధరలు, రైలుమార్గపు వసతులు గల్గి వర్తకపు జమీందారి పన్నులు విధింపబడని అన్ని ప్రదేశములలో, యీ దిగువను తెలియచేయడమైనది.

| | | దూ. | అ. | పై. |
|---|---|---|---|---|
| సన్‌లైట్ | పెద్దది | 0 | 3 | 3 |
| " | చిన్నది | 0 | 2 | 0 |
| లైఫ్‌బాయి | పెద్దది | 0 | 3 | 9 |
| " | చిన్నది | 0 | 2 | 0 |
| లక్సు టాయిలెట్ | పెద్దది | 0 | 4 | 6 |
| " " | చిన్నది | 0 | 1 | 6 |
| లక్సు | పెద్ద ప్యాకెట్ | 0 | 14 | 0 |
| " | మధ్య సైజు | 0 | 7 | 0 |
| " | చిన్న సైజు | 0 | 3 | 6 |
| విమ్ | పెద్దది | 0 | 12 | 0 |
| " | చిన్నది | 0 | 7 | 0 |
| గానేజస్ ఎంప్రెస్ పేల్ | కోపు | 0 | 8 | 0 |
| గానేజస్ పేల్ బార్ | కోపు | 0 | 12 | 0 |
| గానేజస్ హవుసు వైన్ స్ప్రేండు | కోపు | 1 | 2 | 0 |

ప్రజలయొక్క సౌకర్యార్థమై లివర్ బ్రదర్సు వారిచే ప్రకటించబడినది

L.COM.CO-111-TL

## సరియగు మార్గముగా పండ్లను తోము

కొనుటకు యేమీ ఖర్చు లేదు!




పండ్లు తోముకొనుటకు సరియగు మార్గము

కూడదు

పండ్లపై గీతలు తడునట్టి చూర్ణములను ఉపయోగించ కూడదు. ఇవి పండ్ల యొక్క పటుత్వము తగ్గుటకు కారణమై అపాయకరమైన పుళుగులను పుట్టించును.

మంచిది

గిబ్సు డెంటిఫ్రిస్ క్రిమి నాశన శక్తియు మృదుత్వమును కలిగి యుండుటచే చాల మంచిది. పండ్లను తెల్లగాను, నోటిని శుభ్రముగాను, ఆరోగ్యముగాను సువాసన కలిగినదిగాను చేయుచున్నది.

నెలకు అణా మాత్రమే ఖర్చు!

నెలకు ఒక అణా ఖర్చుతో గిబ్సు డెంటిఫ్రిస్ పండ్లను తెల్లగాను, నోటిని శుభ్రముగాను చేయును. 500 సార్లు పండ్లు తోముకొనుటకు కావలసినది యీ చక్కని భరిణలో వుంచబడినది.

Gibbs Dentifrice

ఉపయోగించుట సులభము

GD-B-111 TL

L & W GIBBS LTD., LONDON, ENGLAND

## రీటా

తలవెంట్రుకలను పెంచును

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్.

తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలువాడి గుణమునుపొందియున్నారు. మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు.

రీటా ప్రతిబాటిలుకును వెల సీసా 15 అణాలు

రీటా

హెయిర్ టానిక్

VETO COMPANY, 131 BROADWAY MADRAS.



## వీరరత్న (నెం. 2) తైలము

దీనిని జననేంద్రియమునైన దుష్టనయోపల, బాల్యజనంచలి, అనేక దురధ్వానముల వలనను జననేంద్రియము దార్ఢ్యము చచ్చి బలహీనమైపోవుట, దీనివలన ధీర్పరు నరముల దౌర్బల్యము, నపుంసకత్వము, మొదలయినవాటిని శీఘ్రముగా నివారించి, నరములకు బలమును కలిగించి సంసారమున ఉత్సాహ మొసగును, చేయి మాటలవలన లాభమేమి! ఉపయోగమే సుఖమయిన దృష్టాంతము. దీనివలన గాయములు, పుండ్లు ఏర్పడవు.

వెల సీసా 1-8 రూ, 1-8-0. పోస్టేజి వేరు.

వీరరత్న ఫార్మసీ, 20, బ్రాడ్‌వే, న్యూమార్కెట్, బెంగుళూరు సిటీ.


[౪౪]

# బావాజి ముకుందం

శ్రీ జి. ఎన్. సూరి

ఆ రాత్రి మా పెట్టియూరు కుమారుడి అక్షరాభ్యాససంచచ్చంలో విందు చేశాడు. భోజనం అయిన తర్వాత స్నేహితులందరం డాబామీద కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నాం. ఇంతలో పెట్టియూరు కొడుకు నున్నబిడ్డనుండు ఆపిందు పంటూ మా దగ్గరకు వచ్చి, సిగరెట్లడబ్బా మల్లమీదపెట్టి, మేమందరం పిలుస్తున్నా, వినకుండా తిరిగి చూడకుండా పరుగున వెళ్లిపోయినాడు.

"ఏమట్రా ఈ విధమ ఆచారం! గచ్చికాయలాగు తయారుచేయించావు!" అన్నాడు తొండమాన్.

"రేపు ఈపాటికి పెరుగుతుందిలే. ఎండా కాలంగూడాను. హాయిగా ఉంటాడు" అన్నాడు శాస్త్రుల్లుభాయి.

"అయినా ఈవయసులో అట్లా చేయించడమే మంచిదిరా. ఇకమీదట కుఱ్ఱవాడు చక్కగా బోడిబలుపు బలుస్తాడు" అన్నాడు డాక్టరు టింగన్.

"జుట్టుకు కావలసిన సారంపంటికి పడుకుందన్లే ఉన్నది. అయితే టింగన్! ఒట్టకలవాండ్లకు తెలివితేటలు ఎక్కువగా ఉంటాయట నిజమేనా?" అని అడిగాడు తొండమాన్.

"అదేనిజమైతే మన పెట్టియూరును మహా గొప్ప మేధావి అనవలసివస్తుంది. బట్టతలంటే జ్ఞాపకానికి వచ్చింది. మొన్న ఈమధ్య ఒక వింతగాథ విన్నాను. పెట్టియూరు గనక ఇంకా కొంచెం పక్కపాడి తెప్పిస్తే విని పిస్తాను" అన్నాడు టింగన్.

క్షణం అయేసరికి పళ్లెంనిండా పక్కపాడి తయారయింది. ఒక గుప్పెడు నోటిలో పోసుకుని యథాప్రకారం సిగరెట్టు కాలించి కథ ప్రారంభించాడు.

కొన్నివారాలక్రితం ఒక రోగిని పరీక్ష చేయటానికి నన్ను చుక్కపల్లి అనే పల్లెకు తీసికొనివెళ్లారు. నాకారుకు టైర్లు సక్రిగా లేకపోవటాన రాకపోకలు బస్సులోనే జరుపవలసివచ్చింది. తిరిగి వచ్చేటప్పుడు నేనూ, మందుకోసం నాతోవస్తున్న పెద్దమనిషి ముందుసీటులో కూర్చున్నాం. కారు కొంతసూరం సాగేసరికి మా వెనుక సీటులో ఘర్షణ ప్రారంభమయింది.

"బస్సుప్రయాణం అంటే ముఫత్‌గా కొరుకుతుం దనుకున్నావా యేం? డబ్బు ఇస్తావా ఇవ్వు. లేకపోతే బండిదిగు" అంటున్నాడు కండక్టరు.

ఏమిటా అని వెనుకకు తిరిగి చూశాను. ఈ మాటలను ఒక నల్లథైయేళ్ల వ్యక్తితో అంటున్నాడు. ఆమనిషి బాలకం చూస్తే ఎందుకోగాని అదోవిధంగా కనిపించింది.

"ఇప్పుడు దగ్గరలేదయ్యా బుగ్గికరం పోయినతర్వాత ఇస్తానంటే అంత తొందర పడతావేం?" అని తాపీగా సమాధానం చెప్పాడు ఆవ్యక్తి.

"డబ్బు చేతిలో పడకపోతే ఒక్కగజం కూడా సాగనివ్వను తెలిసిందా? ఏమనుకుని చక్కావయ్యా, దగ్గలేమీలేకుండా?"

"అకస్మాత్తుగా ఊరికెళ్లాల్సినవస్తే యేం చెయ్యమంటావు? నేనేం కుఱ్ఱవాడివాన పనిపోవటానికి?" అని ఆమనిషి తనమాటకు తానే నవ్వుకున్నాడు.

ఆమాటలు వినేసరికి నాకు కొంచెం జాలివేసింది. వెంటనే జేబులోనుంచి పర్సు తీసి ఆయన చార్జీగూడా నేనే ఇస్తాను తీసుకో అని కండక్టరుకు ఇవ్వబోయినాను.

"తమరు దయచేసి ఊరుకోండి. నా తిప్పలు నేను పడతాను" అంటూ నా వంక నన్నగీబాడు కండక్టరు.

చేతిలో ఉన్న విజిల్‌ను ఒక్కసారి ఊదాడు. "ఉండవయ్యా మహాఊదావులే. బస్సును పోనియ్యి. ఇస్తున్నాలే" అని పట్టులోపలిజేబునుంచి ఒక పెద్దపర్సును తీసి అందులో ఉన్న నోట్లన్నింటిని జాగ్రత్తగా లెక్కపెట్టి చివరకు ఒక పదిరూపాయల నోటుతీసి కండక్టరుకు ఇచ్చాడు. చిల్లర కోసం నాదగ్గరలేదంటే-నాదగ్గరలేదని తిరిగి కొంత తగాదా జరిగిన తరువాత ఇంకొక జేబులోనుంచి చిల్లర బయటికి తీసి టిక్కెట్టుకు కావలసిన నాలుగణాలూ ఎట్లాగైతేనేం ఇచ్చివేశాడు. బస్సులో వాళ్లంతా పకపకనవ్వారు. వాళ్లతోపాటు ఆవ్యక్తికూడ జంకూ కొంకూ లేకుండా నవ్వాడు.

నాతో వస్తున్న ఆయనతో "ఆవ్యక్తి ఎవరండి?" అన్నాను. ఈవిధంగా వెల్లిగా చెప్పుకొచ్చాడు.

"అతన్ని గురించి నేను బాగా ఎరుగుదును. వాళ్ల ఊరు బుగ్గికరం. బలరామయ్య అంటారు ఇతని పేరు. కిల్లతండ్రి ఆవూరిలో మంచి మోతుబరి. ఇప్పటికీ తల్లిదండ్రులు జీవించే ఉన్నారు.

"మూడేళ్ల క్రిందటివరకు ఈ బలరామయ్య నల్లమల ప్రాంతాల్లో ఫారెస్టులేంజుగా పనిచేస్తూ ఉండేవాడు. పిల్లలులేరు. ఇతనూ ఇతని భార్య మాత్రమే అక్కడ ఉండేవాళ్లు. ఇద్దరూ చెప్పలేనంత అన్యోన్యంగా కాలం వెళ్లబుచ్చుతూండే వారని ప్రతీతి.

"మనమారు మూడేళ్లకు మునుపు ఒకనాడు ఏదో ఒకకేసు విచారణకోసం ఈబలరామయ్య కొండమీదికి క్యాంపు వెళ్లవలసి వచ్చింది. అక్కడి రహదారి బంగళా ఉన్నది. వెంటవచ్చిన ఇద్దరు జమాన్లు, వంటవాడు, అందరూ ఆవరణలోనే మకాం వేశారు. ఆరాత్రి భోజనంచేసి క్యాంపు కుర్చీపసారాలో పేసుకొని బలరామయ్య సిగరెట్టు కాలుస్తూ కూర్చున్నాడు. ఇంతలో ఒకవైరాగివాడు బంగళాలోకి వచ్చి జమాన్లను యేదో అడుగుతున్నాడు. వాళ్లుకేదు పో పొమ్మంటున్నారు.

"నేనెవరో వచ్చిందెవరో అడిగేదు బలరామయ్య. "ఎవరో గోసాయివాడు అయ్యగారు. పొగాకు కావాలంటాడు. అన్నారు జమాన్లు. అలాగా అని మెదలకుండా పూరుకుంటే, మీరీ బలరామయ్యను ఈరోజున యీ విధంగా చూసివుండేవాళ్లుకారు. కానియేమి తోచకుండా ఉంటాన పొద్దుపోతుందని ఆ వైరాగిని లోపలికి పంపించమన్నాడు.

గోసాయిలోపలికి వచ్చి బలరామయ్య కుర్చీదగ్గర నేలమీద కూర్చున్నాడు. "ఏం కావాలి?" అని అడిగాడు మనవాడు.

"పొగాకు ఉంటేదయచేయించండి"

"మీకు గంజాయికావాలి గాని, పొగా ఎందుకయ్యా?"

"గంజాయి దొరకనప్పుడు పొగాకు పీలుస్తాం దొరగారూ. రెండు రోజులయింది. పొగపీల్చి, ఊపిరికట్టుపట్టినట్లుగా ఉంది బాబయ్యా" అన్నాడు గోసాయి.

"పొగాకులేదు. సిగరెట్లు కావాలంటే ఇస్తాను" అని బలరామయ్య నాలుగింటిని తీసివాడికిచ్చాడు.

"దణ్ణంబాబూ. శలవు. నేవెల్తా" అన్నాడు వైరాగి. "ఫరవాలేదులే. ఇక్కడేకూర్చుని కాల్చుకో" అన్నాడు బలరామయ్య.

ఆ వైరాగివాడు భుజానికి తగిలించి వున్న సంచిలోపలనుంచి చిలుము గొట్టాన్ని బయటికి తీసి నాలుగుసిగరెట్లను చిదిపిపొడుం చేసి, ఆపొడుమును చిలుములో కుక్కినిప్పు అంటించాడు. గంజాయి దమ్ముపట్టినట్లు రెండు మంచిపీల్పులు పీల్చికళ్లు మూసుకుని ఆహా! ఆహా! అంటున్నాడు.

బలరామయ్యవాడివంకనే తదేకదృష్టితో చూస్తూ కూర్చున్నాడు. కొంచెం సేపైన తరువాత 'నీపేరేమిటి' అని అడిగాడు.

"ముకుందబావాజి బాబయ్యా" అన్నాడు వైరాగి.

"మీదగ్గర ఏవోచిటికలు ఉంటాయేలే నిజమేనా?"

"ఏవోకొన్ని ఉంటాయి దొరగారు"

"నీదగ్గర ఏమైనా ఉన్నయ్యా?"

"మూలికలతోసహా కొండపసచ్చానంకి" ఇంకా ఆలోచించేదేదీ లేదు. ఒక్కటిమటుకు దొరికింది అయ్యగారు."

"అదేమిటో చూపిస్తావా?" అని అడిగాడు బలరామయ్య.

సరేనని బావాజి సంచిలోపలినుండి రెండుమూడు పరకాలపేళ్లను బయటికి తీశాడు.

"దేనికి ఉపయోగపడుతుంది ఇది?" అన్నాడు బలరామయ్య.

"ఈపేళ్లను ఎండపెట్టి, పొడుంచేసి, సరస్వతీ కుర్చంలో కలిపి, ఊపిరికట్టిన పుచ్చూర్ణం అందులోవేసి, కొబ్బరి నూనెను దానికి చేర్చి ఒకపూటంతాకాని, తరువాత రాచుకుంటే విపరీతంగా వెంట్రుకలు పెరుగుతవి. ఎంతబట్టతల ఉన్నవాడినైనా ఒకేపూటతో జుట్టుమొలిని తీరుతుంది. ఆఖరుకు పీచు తీసిన కొబ్బరికాయకుకూడ దీనిని రాస్తే మర్నాటికి పీచు పుట్టి తీరుతుంది". అన్నాడు బావాజి ముకుందం.

"అలాగా! తమాషా చిటికేనే ఇది!" అన్నాడు బలరామయ్య.

"పిటిలో కొంత ఇస్తాను. తమరుపరీక్ష చేసి చూడండి. మా గురువుమాట ఎటుమంటిదో మీకే తెలుస్తుంది." అని అపేళ్లను తుంచి సగం మనవాడి చేతిలో పోశాడు. "సరే చూస్తాలే" అని వాటిని భద్రంగా చేతిరుమాలులో మూట గట్టాడు బలరామయ్య. కొంత సేపటికి బావాజి శలవు తీసుకొని వెళ్లి పోయినాడు.

క్యాంపునుంచి మరునాటికి ఇంటికి తిరిగి వచ్చాడు. కాని కొంతకాలం వరకూ ఈ చిటికె ప్రస్తావనే ఎత్తుకోలేదు. ఒంటిరెండు సార్లు జ్ఞాపకానికి వచ్చినా భార్య కమలమ్మ ఎగతాళి చేస్తుందని ఆమూలికల మాటను బయటికికూడ తీయలేదు. అయితే పరీక్షనేని చూడాలని మాత్రం మనసులో కుతూహలంగా ఉండేది.

ఇంతలో సంక్రాంతి పండుగవచ్చింది. ఒకవారం రోజులలో తిరిగి పంపిస్తానని కమలమ్మను వాళ్ల అన్నయ్య వచ్చి పుట్టింటికి తీసికొని వెళ్లాడు. చిటికెప్రభావం చూచేందుకు మంచి అవకాశం దొరకిందనుకున్నాడు బలరామయ్య. జమాన్లను పంపించి కావలసిన సరుకు సరంజామా తెప్పించాడు. వైరాగి బావాజి చెప్పినదానికి తూచా తప్పకుండ తైలం తయారుచేశాడు. ఇంటిలో తలనూనెకు వాడుతుండే పీసాను శుభ్రంచేసి దానిలోనింపి, అలమరలో ఎప్పటివోటనే పెట్టి వుంచాడు.

పండుగ తరువాత రెండు రోజులకు పల్లె ఫారెస్టు ఆఫీసరు తనింటికి వచ్చాడు. ఆయనతోపాటు బలరామయ్యకూడ ఊరు పడిచి టూరింగు చేయవలసి వచ్చింది. టూరుమీద ఉన్నప్పుడు ఒకనాటి సాయంత్రం పుట్టింటి నుంచి కమలమ్మ తిరిగి వచ్చింది. అది ఎలి రోజులు. ఆయేడు చలిబాధ మర్రీ అధికంగా వున్నది. ఎక్కడ మాసినా వళ్లు పగిలిపోతాయి, పెదవులు పగిలిపోతాయి తీవ్ర కనబడ్డం లేదు. ఆ వచ్చినరోజు సాయంత్రం కమలమ్మ, పగిలిన ముఖానికి పూసి రాదుకుందామని అలమర తెరిచింది. అలవాటు చొప్పున మామూలుగా ఉపయోగించే తల నూనె సీసాను తీసి చేతిలో ఇంత వేసుకుని ముఖానికి రాచి బాగారుద్దింది. నూనెమాతిన వాసనను గమనించింది. గాని కొత్త తల నూనెను తెప్పించినట్లున్నా డనుకున్నది.

మరునాటి ఉదయం బలరామయ్య క్యాంపునుంచి తిరిగి వచ్చాడు. ఆసాయంత్రం కమలమ్మకు జబ్బుతో ముఖం కడుగుకుంటున్నప్పుడు తన బుగ్గలూ గడ్డం కొంచెము గరగరమని తగిలినై. వళ్లు పగిలివుంటాన అట్టా ఉన్న దేమోలే అని సమాధాన పడుచున్నది. తరువాతకూడ బలరామయ్యతో ఈ విషయమే తీసికొని రాలేదు. ఆరాత్రే ఆయన సీసాను భద్రంచేశాడు.

ఆ మర్నాడు సాయంత్రం కమలమ్మ అద్దంలో చూసుకునేప్పటికి ముఖం మీద వాళ్లకు రెండు రోజులవరకు గడ్డం చేసుకోకపోతే ఎట్లా వుంటుందో అవిధంగా కనిపించింది. గాభరాపడుతూ అద్దం చేతిలో పెట్టుకుని అటూ ఇటూ పిచ్చి యెత్తిన దాని మాదిరి తిరగటం మొదలుపెట్టింది. ఇంతలో బలరామయ్య ఆఫీసునుండి ఇంటికి వచ్చాడు. లోపలికి వెళ్లి కమలమ్మను చూసి "ఏమిటా ఖంగారు" అన్నాడు. అమాంతంగా ఆమె అతని మెడ చుట్టూ చేతులు వేసి బావురుమన్నది. ఎందుకు? ఎందుకు? అని ఆమె ముఖం వంకచూశాడు. కనబడిన దృశ్యానికి నుండె పగిలిపోయింది.

"ఆ అలమారులోని నూనెను రాదుపన్నావా?" అని అడిగాడు. ఏడుస్తూ అవున్నది. "అయ్యో కమలా!" అని నిలువునా కూలిపోయినాడు.

అక్షణంనుంచి బలరామయ్యకు మతి చెడిపోయింది. తరువాత ఇతడి తల్లిదండ్రులు అక్కడికిపోయి ఈవూరుతీసుకొనివచ్చారు." అంటూ డాక్టరు టింగన్ లేచాడు.

"అతని భార్యవిషయం యేమందిరా?" అని అడిగాడు తొండమాన్.

"ఏమయిందో నాకూ తెలియదు. సరిగా అక్కడికి వచ్చేప్పటికి నాకు నిద్రవెళుపవచ్చింది." అని పకపకనవ్వాడుటింగన్. "ఓరిగాడిదా! కలలోవచ్చిన విషయాన్ని కథగాచెపుతావుట్రా?" అన్నాడు శాస్త్రుల్లుభాయి.

"ఏడిశావులే వెళుదాంపద. నా కారులో మీ ఇంటిదగ్గర దిగవిడిచిపోతాను" అని బయలుదేరాడు. మేమంతకూడ నెమ్మదిగా కొంపలకు బయలుదేరాం.

## గ్రంథపరిచయం

### కమ్యూనిస్టులారా! ఎటు?

[శ్రీనుండ్రుముల నరసింగరావు. ప్రకాశకులు: ఆంధ్రజాతీయపక్షము, మల్లాగూడెం, హైద్రాబాద్ (నైజాం) వెల 8 అణాలు]

నైజాం ఆంధ్రమహాసభలో కమ్యూనిస్టులు ఆరంభించిన 'వెంపరంగా' కి ఇది చక్కని సమాధానం. స్టాలిన్‌ధోరణి, రష్యా ప్రస్తుతవైఖరి, సోషలిస్ట్ కమ్యూనిస్ట్ తత్వములు సహేతుకంగా విమర్శింపబడినవి. చదువరులను ఈనిన్నిపాత్రను మంచి ఆలోచనలకు పురికొల్పగలదు.

నరసింగరావుగారిని 'ప్రోత్సహించి' ఇట్టి గ్రంథాన్ని వారిచే వ్రాయించినందుకు హైద్రాబాద్ కమ్యూనిస్టులకు, ధన్యవాదములు. 'జ'

* * *

### కాముకి

[శ్రీ ధనికొండ హనుమంతరావు. ధర రూపాయి. తెనాలి శేషు అండ్ కో వారి ప్రచురణ.]

కాముకి, తిరుగుబాటు, అగ్నిపరీక్ష, రెండు తలలు, కక్షకోసం, కృతజ్ఞుడు, జారకాళ్లు అనే కథలు ఉన్నవి ఈ సంపుటములో. తొలికథపేరే గ్రంథమునకూ పేరు. తనతోటి రైలుప్రయాణికురాలైన రాణ్ని కవ్వించి, ఊరిద్దామనే ఆమె పడిన పాట్లు— యీ పుకిలి చేష్టలచేత చిరాకు (అసహ్యం) పడిన శ్రీధర మనే యువకుని ఊహలూ చక్కగా నిరూపించబడినవి తొలి కథలో. అగ్నిపరీక్ష, జారకాళ్లు, రెండు తలలు అంధకారమైన కథలు. కృతజ్ఞుడు అనే కథను అంతగా విస్తరించి పొడిగించ నక్కరలేదేమో కుష్ఠంగా చెప్పి రసవంతం చెయ్యవచ్చు.

హనుమంతరావుగారు అవ్యాహతంగా వ్రాస్తున్నవారు. వారిని గురించీ, వారి రచనలను గూర్చి కొత్తగా పరిచయంచెయ్య నవసరం లేదనుకుంటాను.

జయంతి కుమారస్వామి.

### గ్రంథస్వీకారం

#### నేటి భారతదేశంలో ఒక యువక హృదయం

[గాయిరాల యువజన ప్రభాకరసంఘము, కాప్పుర్రు, గుంటూరు.]


నటీమణులవలె మీశరీరసౌందర్యమును కాపాడుకొనుడు!




## అపాలతో

"నిజానికి నా చర్మము ఇంత మృదువుగాను కోమలముగాను యుండుటకు కారణం లక్సు టాయిలెట్ సబ్బే" అని అంటుంది అందమైన అపాలత. చర్మమును కళంకపరచు మురికిని శుభ్రముగా నిర్మూలించుటకు ఈమె లక్సు టాయిలెట్ సబ్బునుండి వెలువడు పుష్కలమైన నురుగుపై ఆధారపడును. చాలామంది హిందూదేశపు నటీమణులు యీ సబ్బును ఎల్లప్పుడు వాడుచున్నారు.

లక్సు టాయిలెట్ సబ్బు

LTS. 126-111-40 TL

LEVER BROTHERS (INDIA) LIMITED






సి. ఎం. టి. మెర్సరైజ్డ్ స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ, లిమిటెడ్, కోయంబతూరు

S.M. 25—Telugu



భారతదేశమునం దెల్లచోట్ల అమ్మబడు

## హార్లిక్స్

చిల్లరధర సీసా ఒకటికి

రూ. 3-10-0

ఇది ఇండియాగవర్నమెంటువారిచే నిర్ణయింపబడినది

మీ హార్లిక్స్ సీసాకు దీనికన్న ఎక్కువ యివ్వకుడు.

ప్రజల హితముకొరకై హార్లిక్స్ లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది.